వైఎస్ఆర్
కడప-అన్నమయ్య వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
మంగళవారం 07 అక్టోబర్ 2025

అధిక వర్షంతో కోతకు గురైన పంటలు

మైదుకూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

మైదుకూర మండలం లోని ఆదిరెడ్డి పల్లె సచివాలయం పరిధిలోని ముసలినాయన పల్లె గ్రామంలో సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పంటలు నీటిలో మునిగిపోయాయి. ఇప్పటికే గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులకు గురవుతుంటే వర్షంతో నిండా మునిగిపోయిన రైతు దీనికి తోడు రోడ్లు నిర్మిస్తున్న అధికారుల నిరక్ష్యంతో చేతికొచ్చిన పంట నోటిదాకా అందడం లేదు. ఆదిరెడ్డి పల్లె ముసన్నాయి పల్లె మధ్యలో నిర్మిస్తున్న రోడ్డు పనుల్లో బ్రిడ్జిలకు సరైన కాలవలు తీయకపోవడంతో కురిసిన వర్షాలకు పంటలన్నీ జలమయమయ్యాయి. ఇప్పుడే గిట్టుబాటు ధర లేక సగం మునిగిపోయాం. ఈ బ్రిడ్జిలో నిర్మాణం సరిగలేక పూర్తిగా మునిగిపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి దీనికి తగిన పరిహారం ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని మొరపెట్టుకున్నారు.

దువ్వూరులో భారీ వర్షం

నీట మునిగిన పంట పొలాలు

దువ్వూరు అక్టోబర్ 06, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో సోమవారం తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లోని వ్యవసాయ పంట పొలాలు మునిగిపోయాయి. మండలంలో 47.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షానికి దువ్వూరులోని అలుగు వంక, గుడిపాడు వంక, చింతకుంట వంక ఉధృతంగా ప్రవహించాయి. అలాగే నీలాపురంలోని సుగాలి తాండా నుంచి నీలాపురం వచ్చే రహదారిలో ఉన్న వంక మునిగిపోవడంతో అక్కడ సుగాలి తాండా వాసులు ఇబ్బందులు పడ్డారు. సోమవారం కురిసిన వర్షంతో మండలంలో ఒక వరి, పసుపుకు ప్రయోజనం జరుగుతుందని మిగతా ఉల్లి, మినుముకు భారీ నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. ఇటీవల ఎండలు ఎక్కువగా ఉండటంతో సోమవారం కురిసిన వర్షం ప్రజలకు ఉపశమనం కల్పించిందని చెప్పవచ్చును. అయితే రైతులకు భారీ నష్టమే కల్పించింది.

గండికోట ముంపు నిర్వాసితులకు

న్యాయబద్ధమైన పరిహారం, పునరావాసం..

కడప కలెక్టరేట్ అక్టోబర్ 6, ప్రభాతవార్త :

గండికోట జలాశయ నిర్వాసిత గ్రామస్తులకు పునరావాసం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, న్యాయబద్ధమైన పరిహారం అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు గండికోట జలాశయం ముంపు గ్రామస్తులకు పునరావసం, పరిహారం, మౌలిక సదుపాయాలు కల్పించే అంశమై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జేసీ అదితి సింగ్, ఆర్డీవో సాయిశ్రీ, ఎస్డీసిలు శాంతమ్మ, నీలమయ్య లతో కలిసి గ్రామస్తులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గండికోట రిజర్వాయర్లో పూర్తిస్థాయిలో నీటిని నిల్వచేసి జిల్లాను సస్యశ్యామలం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని రకాల నీటి అవసరాలను తీర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నీటి నిల్వ సామర్థం పెంపుదల విషయంలో మరికొన్ని గ్రామాలు ముంపునకు గురి కావడంతో ఆయా గ్రామస్థూలకు కూడా పరిహారం, పునరావాసం కల్పించడంలో భాగంగా వివిధ దశల్లో పరిహారం, పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి నివాస గృహాలను లబ్ధిదారులకు వారి పేరుతో దృవీకరణ, రిజిస్ట్రేషన్ చేయించి అందించేందుకు తక్షణమే చర్యలు చేపడుతామన్నారు. గండికోట నిర్వాసిత గ్రామస్తులకు పునరావాసం, పరిహారం కల్పన విషయంలో 2019, 2023 వరకు కూడా చాలా వరకు పరిహారం అందించడం జరిగిందని, కొండాపురం నమండలంలోని ఇంకా 3 గ్రామాలకు పరిహారం అందాల్సి ఉందన్నారు. మొత్తం 22 గ్రామాల వరకు ముంపునకు కూరయ్యాయని, వారందరికీ పరిహారం, పునరావాసం కూడా కల్పించడం జరిగిందన్నారు. మొత్తం 26 పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పునరావాసం కల్పించడంలో కొన్ని అంశాలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకారం అందాల్సిన పరిహారం నిధులు, పునరావాస కల్పనలో భాగంగా పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంలో పూర్తి స్థాయిలో పనులను చేపట్టాల్సి ఉందన్నారు. అంతే కాకుండా సామాజిక, ఆర్థిక సర్వే విషయంలో కూడా పూర్తిస్థాయిలో వివరాలు అందాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గండికోట పునరావాస గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సరిస్తోందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. అంతేకాకుండా గండికోట రిజర్వాయర్ కోసం భూములు, ఇళ్లను కోల్పోయిన నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లపుడు వెన్నంటే ఉంటుందన్నారు. పునరావాస కాలనీల్లో అన్నిరకాల మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విస్తృతమైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందేలా ప్రాజెక్టులు రానున్నాయన్నారు. అనంతరం ముంపు గ్రామాలకు సంబంధించిన సమస్యలపై ఆయా గ్రామస్తుల నుండి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అర్జీలను స్వీకరించారు. ఎర్రగుంట్ల మండలం హనుమనగుత్తి పునరావాస గ్రామంలో స్మశానవాటిక లేక నానా అవస్థలు పడుతున్నామని పలువురు తెలిపారు. కొండాపురం మండలంలో పాఠశాల, జూనియర్ కళాశాలకు స్థలం, భవనాల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్.. జిల్లా కలెక్టర్ ను కోరారు. అలాగే.. దత్తాపురం పునరావాస గ్రామంలో చాలా స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని.. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని, ఆలయాలను పునర్మించాలని, కొంతమందికి పరిహారం పంపిణీ కూడా పెండింగ్ లో ఉందన్నారు. ఈ సందర్భంగా పేస్1, పేస్.2, పేస్ 3, పేస్ 4 కింద పునరావాసం కల్పించిన గ్రామాల్లో పెండింగ్ లోవున్న ప్యాకేజీ సమస్యను పరిష్కరించాలని పలువురు నిర్వాసిత గ్రామస్థులు వివిధ రకాల సమ,స్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్ అండ్ బి, పీఆర్, హౌసింగ్ సంబందిత శాఖల అధికారులు, నిర్వాసిత గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిపై ఉపాధ్యాయుడు దాడి కేసులో విచారణ

లక్కిరెడ్డిపల్లె; అక్టోబర్ 06, ప్రభాతవార్త

తంబళ్లపల్లి నియోజవర్గం బి. కొత్తకోట సమీపంలోని గట్టు గ్రామపంచాయితి గట్ల వద్ద ఏర్పాటైనా రిషి వాటిక గురుకులం పాఠశాలలో ఫీజ్ చెల్లించలేదు అంటూ ఉపాధ్యాయుడి పైశాచికంతో కంటి చూపు కోల్పోయిన లక్కిరెడ్డిపల్లి మండలం కోణంపేట గ్రామపంచాయితీ కళాడివాండ్లపల్లి చెందిన కొండా శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి గత మాసం లో కంటి చూపు కోల్పోయిన కేసులో సోమవారం మదనపల్లి 2వ పట్టణ సి. ఐ. రాజారెడ్డి తల్లిదండ్రుల సమక్షంలో విచారణ చేపట్టారు. విచారణ లో భాగంగా విద్యార్థి శేషాద్రి రెడ్డి సి. ఐ. రాజారెడ్డి కి వివరిస్తూ వేదవ్యాస్ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిచే రిషి వాటిక గురుకులం లో భోధనేతర సిబ్బంది గా పని చేస్తున్న ఆర్ వెంకటేష్ అనే వ్యక్తి శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి తండ్రి అమరనాథ రెడ్డి కీ ఫోన్ ద్వారా ఒక లక్ష ఫీజు చెల్లించలాంటూ ముందుగా తెలియజేసారు. రెండు రోజుల ఆలస్యం అవ్వడంతో విద్యార్థి శేషాద్రి రెడ్డి పై వెంకటేష్ అనే సిబ్బంది తన పైశాచికత్వంను ప్రదర్శిస్తూ రాయితో విద్యార్థి పై బలంగా కొట్టడంతో ఒక్క సారిగా కన్ను పై పడి కన్ను నుండి రక్త శ్రావం అయ్యినట్లు తెలిపారు. ఉన్నట్టుండి శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి స్పృహ తప్పి పడిపోవడంతో పాఠశాల సిబ్బంది గుట్టు చప్పుడు కాకుండా సొంత వైద్యం చేయడంతో కుడి కన్ను లోని రేటినా పూర్తిగా జారిపోయి దెబ్బ తిన్నట్లు గమనించి, తండ్రి అమరనాథ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించ్చారన్నారు. హుటా హుటిన తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తరలించిన శేషాద్రి రెడ్డి కీ అక్కడ వైద్యులు పరీక్షల అనంతరం కంటికి ఆపరేషన్ చేయించ్చారన్నారు. అక్కడి నుండి విద్యార్థి శేషాద్రి రెడ్డి ని స్వగ్రామం అయిన లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామం కాలాడివాళ్ళ పల్లెకు తీసుకొచ్చామన్నారు. పదో తరగతి వరకు సెప్టెంబర్ 7న విద్యార్థి పై దాడి చేయగా అదే నెల 14వ తేదీన విద్యార్థి శేష శ్రీ సభ్యులువిద్యార్థి శేషద్రి రెడ్డి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బి కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్కడి పోలీసులు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించకుండా ఆ పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కయి అక్కడ పనిచేసే భోధనేతర సిబ్బంది వెంకటేష్ పై మాత్రమే కేసు నమోదు చేసి చేతులు దులుపుకొని ఇప్పటి వరకు ఆ పాఠశాలపై గాని, వెంకటేష్ ను గాని ఇప్పటి వరకు అరెస్ట్ చేయకుండా ఎటువంటి చర్యలు తీసుకోలేదాన్నారు. ఈ తంతు ఇలా కొనసాగుతున్న నేపథ్యంలోనే పాఠశాల యాజమాన్యంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో పాటు , డిజిపి కీ, హోం సెక్రటరీ కీ, హోం మంత్రి కీ, ఉమెన్ మినిస్ట్రీ సెంట్రల్ తో ఫోన్ ద్వారా తెలపడం తో పాటు వాట్సప్ ద్వారా రిటర్న్ కంప్లైంట్ ఇవ్వడం, నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్(ఎన్ సి పి సి ఆర్) కీ పిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడు శేషాద్రి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదును ఏమాత్రం పట్టించుకోకుండా నిందితుడు వెంకటేష్, పాఠశాల యాజమాన్యం ను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం స్టేట్, సెంట్రల్ సెంట్రల్ వారికి తప్పుడు సమాచారం అందిస్తూ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఇంతటితో ఈ కేసు వదిలేయకపోతే విద్యార్థి శేషాద్రి రెడ్డి ని, తండ్రి అమర్నాథరెడ్డిని ఇద్దరిని లేకుండా చేస్తామంటూ అదే పాఠశాల లో చదువుకునే మరొక విద్యార్థి తండ్రి పాఠశాల తరఫున వంత పాడుతూ కాలాడి వాండ్ల పల్లెకు వచ్చి బాధితుడు శేషాద్రి రెడ్డి చెవిన వేసినట్లు తెలిపారు. దీంతో శేషాద్రి రెడ్డి తన తండ్రికి జరిగిన విషయం తెలియజేయడంతో తన బిడ్డకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రంలో ఏ బిడ్డకు జరగకూడదు అనే నినాదంతో కేసును పై వారికి ఇవ్వడం జరిగిందాన్నారు. అనంతరం విచారణ పేరుతో మదనపల్లె నుండి వచ్చిన సిఐ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి కాలాడివాండ్లపల్లెకు వచ్చి బాధితుడు విద్యార్థి శేషాద్రి రెడ్డిని ఇంట్లో నుండి బయటికి బలవంతంగా లాక్కెళ్ళే ప్రయత్నం చేయగా విద్యార్థి శేషాద్రి రెడ్డి భయభ్రాంతులకు గురై కుప్పకూలిపోయినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ పేరుతో విద్యార్థి శేషాద్రి రెడ్డి పై బలవంతం చేస్తున్న సిఐ గోపాల్ రెడ్డి వీడియోలను స్థానికులు తీయడంతో చాటు మాటుగా డ్రెస్సు మార్చుకునే ప్రయత్నం చేసి అక్కడనుండి జారుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైన ఎటువంటి అనుమతులు లేని ఆ పాఠశాల ను మూసివేసి, పాఠశాల యాజమాన్యంను అదుపులోకి తీసుకోని, నిందుతుడు వెంకటేష్ ను జైలుకు పంపాలని వారు కోరారు. తన బిడ్డకు జరిగిన అన్యాయం పై న్యాయపోరాటానికైనా తాను సిద్ధంగా ఉన్నానని విద్యార్థి శేషాద్రి తండ్రి అమర్నాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు జిల్లా ఎస్పీ నిందితులను అదుపులోకి తీసుకునేలా చొరవ చూపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అంతర్రాష్ట్ర బైకుల దొంగ అరెస్ట్

రూ.13.50 లక్షల విలువ గల 25 వాహనాలు స్వాధీనం

మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 6 ప్రభాతవార్త.

అంతర్రాష్ట్ర బైకుల దొంగను అరెస్టు చేసినట్లు అరెస్టు చేసినట్లు డిఎస్పీ మహేంద్ర, సీఐ కళా వెంకటరమణ లు తెలిపారు. సోమవారం తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద నిందితున్ని అరెస్ట్ వివరాలు వెల్లడించారు. అరెస్ట్ కు సంబంధించి డిఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం చంద్రమాకుల పల్లెకు చెందిన పులి వెంకటరెడ్డి (33) మదనపల్లెతో పాటు కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా, తిరుపతి జిల్లా ప్రాంతాల్లో సుమారు 40 బైక్ లు దొంగలించాడన్నారు. వీటిలో 25 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, ఇంకా 20 వాహనాల వివరాలు తెలియాల్సి ఉందన్నారు. పొరుగు రాష్ట్రంలో చోరీ చేసిన వాహనాలను ఆంధ్రప్రదేశ్ అమ్మడం, ఏపిలో చోరీ చేసిన వాహనాలను పక్క రాష్ట్రంలో అమ్ముతూ సొమ్ము చేసుకునేవాడని తెలిపారు. బైకులు చోరీకి గురవ్వుతుండడంతో నిఘా పెట్టిన మదనపల్లె తాలూకా పోలీసులు బసినికొండలో వాహనాల తనిఖీలో ఉండగా ద్విచక్రవాహనంలో అటుగా వచ్చిన నిందితుడు వెంకట్ రెడ్డి పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయడంతో పట్టుకోవడం జరిగిందన్నారు. విచారణలో నిందితుడు నేరం ఒప్పుకోవడంతో నిందితుడు దాచిపెట్టి న 25 బైకులను స్వాధీనం చేసుకునన్నారు. కేసు దర్యాప్తు ను కొనసాగించి చోరికి గురైన మరిన్ని వాహనాలను రికవరీ చేస్తామని డిఎస్పీ తెలిపారు.

ప్రజలకు తగ్గట్టు ప్రణాళికలు ఎక్కడ..??

ఆక్రమణలపై చర్యలు చేపట్టకపోతే భారీ వర్షాలతో పెను ప్రమాదమే,

మైదుకూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పట్టణంలోని బద్వేల్ రోడ్డు పొట్టి శ్రీరాములు సర్కిల్లో పోరుమామిళ్ల రహదారి ఎర్ర చెరువు నుండి అలువు నీరు పారే వంక పూర్వం నుండి ఉండేది రాను రాను ఆక్రమణలకు గురై వంకపై నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో నిరక్ష్యం వల్ల అలుగు వంక నీరు పారకుండా అధికారుల అలసత్వం నిరక్ష్యం వల్ల జరిగింది. అంతేకాకుండా అలుగు వంక పోరుమామిళ్ల రహదారి నుండి కడప రోడ్డు వరకు సాగే వంక పొడవున అన్ని ఆక్రమణలే దీంతో బద్వేల్ రోడ్డు శీలంనగర్ ఏరియా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అతి భారీ వర్షాలు కురిస్తే నల్లమల అడవుల నుండి ఎద్దడుగు కనుమ, భైరవకోన, తిప్పిరెడ్డిపల్లి అడవుల నుండి వచ్చే వర్షపు నీరు మైదుకూరు ఎర్ర చెరువుకు చేరుతుంది చెరువు నిండితే మున్సిపాలిటీలోని పట్టణం శీలంనగర్ కడప రోడ్డు వైపు నీరు ఉధృతంగా రావడం ఖాయం. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవతో ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు, ప్రణాళికలు రచించి ఆక్రమణల చెర నుండి కాలువను కాపాడి రాబోవు తరాలలో పట్టణానికి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సుందరీకరణ చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. సమస్య వచ్చినప్పుడల్లా అధికారులు చూచి తూతూ మంత్రంగా చర్యలు చేపట్టడం మానుకొని రాబోవు తరాలకు సమస్యలు రాకుండా గట్టి ప్రాణాలికలు చేయకపోతే పాలకుల నిరక్ష్యం, అధికారుల అలసత్వంతో ప్రజల ఇబ్బంది పడతారు. ఇది ఈనాటి సమస్య కాదు గ్రామ పెద్దలు కూడా పట్టణం గురించి ఆలోచించాలి ఎవరో వస్తారు ఏదో చేస్తారని పక్కన పెడితే ఇబ్బందులు పడుతాము. కావున స్థానికులు ఎంత ఫైట్ చేస్తే అంత మంచి జరుగుతుంది. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ పెద్దలు పై స్థాయిలో పోరాటం చేయాలని సమస్యలను పునరావతం కాకుండా అభివృద్ధి, విద్యాసంస్థలు, రోడ్డు విస్తరణ, మున్సిపాలిటీ సుందరీకరణ, అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి మున్సిపాలిటీ సమస్యలు, అభివృద్ధిపై వివరించి నిధులు అభివృద్ధి సాధించకపోతే నష్టపోతాము. ఎవరో వస్తారు ఏదో చేస్తారని స్థానికులు వెనుగడకు వేస్తే దోచుకొని దాచుకొని వెళ్ళిపోతారు.

వర్షపు నీరును పరిశీలించిన ఆకుల కృష్ణయ్య,

శీలం నగర్ పొట్టి శ్రీరాములు విగ్రహం సర్కిల్లో ప్రవహిస్తున్న వర్షపు నీరును విషయం తెలుసుకొని మాజీ మాధవరాయ దేవస్థానం చైర్మన్ ఆకుల కృష్ణయ్య, మాదం రమణ, మున్సిపాలిటీ అధికారులు, పరిశీలించారు. ప్రజలకు, వాహనదారులకు, బాటసారులకు ఇబ్బందులు కలగకుండా సత్వరమే మున్సిపాలిటీ అధికారులు చర్యలు చేపట్టారు. అయితే స్థానికులు మాత్రం తాత్కాలిక చర్యలు తో సమస్య పరిష్కారం కాదని గతంలో ఉన్న వంక ఆక్రమణలపై చర్యలు తీసుకొని పూర్వం ఉన్న బ్రిడ్జి నిర్మాణం ఏ స్థాయిలో ఉన్నదో అదే స్థాయిలో మళ్లీ చేపట్టాలని అలా జరిగితే ఎంత వర్షపు నీరు వచ్చినా కాలువ వెంబడి వెళ్లిపోతాయని అధికారులతో మొరపెట్టుకున్నారు.

ఫైనాన్స్ సిబ్బంది వేధింపులపై చర్యలు తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్

జమ్మలమడుగు, అక్టోబరు 6, ప్రభాతవార్త:

పట్టణంలోని ఓ ఫైనాన్స్ సిబ్బంది రుణగ్రస్తులపై వేధింపు చర్యలకు పాల్పడుతున్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలుపుతూ రుణ వేధింపులు ఆపాలని సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సాయిశ్రీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలోని ఫైనాన్స్ సిబ్బంది లోన్ రికవరీ సమయంలో రుణ గ్రస్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఫైనాన్స్ సిబ్బంది నడుచుకోకుండా సొంత నిబంధనలతో లోన్ తీసుకున్న వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా టువీలర్లను ఇంటి వద్దకు వచ్చి బెదిరించి చుట్టుపక్కల వారి ముందు అవమానకర రీతిలో ప్రవర్తించి దౌర్జన్యంగా రుణగ్రస్తుడితో ఎటువంటి సంతకాలు తీసుకోకుండా వాహనాలను తీసుకెళ్తున్నారన్నారు. వీరి వేధింపులకు తట్టుకోలేక కొంత మంది ఆత్మహత్య యత్నం చేసుకుంటున్నారన్నారు. కావునా పట్టణంలోని ఫైనాన్స్ సిబ్బంది వేధింపులు ఆపాలని దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు సుభహాన్‌లు పాల్గొన్నారు.

నాణ్యతతో పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి, అక్టోబర్ 06 ప్రభాతవార్త :

పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ప్రజల సమస్యలపై పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

రాయచోటి అక్టోబర్ 6 ప్రభాతవార్త

ప్రజల సమస్యలపై పోలీసులు ఎప్పుడూ జవాబుదారీతనం కలిగి స్పందించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం రాయచోటి పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలు స్వీకరించి, వారితో ముఖాముఖి చర్చించారు. కుటుంబ కలహాలు, భూఆస్థి వివాదాలు, తల్లిదండ్రులపై వేధింపులు, భర్త లేదా అత్తారింటివారి వేధింపులు, సైబర్ మోసాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీ వసూలీలు, ఆన్లైన్ మోసాలు, ప్రేమ పేరుతో మోసాలు వంటి అనేక అంశాలపై ఫిర్యాదుదారులు తమ సమస్యలను వివరించారు. ఫిర్యాదులపై స్పందించిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి గారు సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీలు వాస్తవాలుగా తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుని, చేపట్టిన చర్యలపై నివేదికను జిల్లా పోలీస్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. "ప్రజలు ఎలాంటి సమస్యతో వచ్చినా వారికి న్యాయం జరిగేలా పోలీసులు ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.

బాధిత రైతులకు న్యాయం చేస్తాం : చమర్తి

సిద్ధవటం అక్టోబర్ 6 ప్రభాతవార్త

అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంట పొలాలను రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పరిశీలించి బాధిత రైతులకు న్యాయం చేస్తామని రైతులకు భరోసా కల్పించారు మండలంలోని లింగంపల్లి, కడ పాయపల్లె గ్రామాలలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను సోమవారం రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు వరి పంట పొలాలను పరిశీలించి బాధిత రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ రాజంపేట, వంతాటిపల్లి, లింగంపల్లి, క డ పాయపల్లె గ్రామాల రైతుల వరి పంట దిగుబడి వచ్చే సమయంలో వర్షానికి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అధికారులు నివేదిక ప్రకారం 105 ఎకరాల వరి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేశారని పూర్తిగా నివేదిక సమర్పించి ఉన్న తాధికారులకు నివేదిక పంపమని తెలిపామని దెబ్బతిన్న వరి పంటల రైతు కుటుంబాలకు న్యాయం చేస్తామని తెలిపారు గత ఐదేళ్ల పాలనలో రైతుల పంట పొలాలు అకాల వర్షాల ద్వారా దెబ్బతింటే అప్పటి ప్రజాప్రతినిధులు రైతుల పొలాల్లో వచ్చి పరిశీలించిన దాఖలాలు లేవని దెబ్బతిన్న వరి పంటల 107 కుటుంబాల రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రైతుల పట్ల చిత్తశుద్ధితో రైతు భరోసా, పంట పొలాలకు యూరియా కొరత లేకుండా చూశారని తెలిపారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మండల ఎస్సై మహమ్మద్ రఫీ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశార్డు కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి, ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు, ముద్దు కృష్ణారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చలమయ్య యాదవ్, ఎక్స్ ఎంపీపీ నరసిం

ప్రజలతో మమేకమై పలు అంశాలు పై అవగాహన కార్యక్రమం

రామసముద్రం అక్టోబర్ 6 ప్రభాతవార్త

అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలం చెంబకూరు మేజర్ పంచాయతీలో సోమవారం ఎస్సై డి రమేష్ బాబు సందర్శించి పలు అంశాలుపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎస్సై మాట్లాడుతూ మండలం ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకోసం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాధ్ ఆదేశాలమేరకు చెంబకూరులో పోలీస్ లు విజిబుల్ పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ నేరాలు నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలబారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఫోన్ లో ఎవ్వరైనా మెసేజ్ లో పెట్టె లింకులను క్లిక్ చేయవద్దన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరికి పంచుకోవద్దని సూచించారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్ లు సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవన్నారు. పోలీసులు ప్రజలు మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తామన్నారు. ప్రజల భద్రతకు సంబందించిన ఏదైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే మండలంకేంద్రంలో పోలీస్ సిబ్బందిలో వాహనాలు తనికీ చేశారు. సరైన పత్రాలు లేని 20 వాహనాలకు జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ మద్యం పై హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలి

వైసిపి ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ డిమాండ్

మదనపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం.

నకిలీ మద్యం విక్రయాలపై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని వైకాపా నియోజవర్గ ఇన్చార్జి నిషా అహ్మద్ డిమాండ్ చేశారు. సోమవారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని నకిలీ మద్యానికి కేరాఫ్ అడ్రెస్ చేయాలని అనుకున్నారా సిఎం చంద్రబాబునాయుడు, పరిశ్రమలు తెస్తా అంటే ప్రజలు నమ్మిపోయారు.తీరా మీరు నకిలీ మద్యం తయారీ కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తారని ఎవరూ ఊహించ లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యం తయారీ పైన విమర్శలు గుప్పించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువులో టిడిపి నాయకుల కనుసన్నల్లో జరిగిన నకిలీ మద్యం తయారీ పైన ఏమీ సమాధానం చెబుతారని నిలదీశారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ళు ఏర్పాటు చేసిన ఇలాంటి నకిలీ మద్యం పరిశ్రమలు ఇంకేన్ని ఉన్నాయో అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో పేరుకి బ్రాండ్లు, లోపల కల్తీ మద్యం ఎరులై పారుతోందని విమర్శలు గుప్పించారు. కల్తీ మద్యం ఏడాది కాలంగా చీకటి వ్యాపారంగా జరుగుతోందని, ఇప్పటి వరకు ఎంత అమ్మకాలు సాగించారు, తాగి ఎంతమంది అనారోగ్యంతో ఆసుపత్రులలో చేరారని ప్రశ్నించారు. మన విజన్ విజనరీ అంటే ఇదేనా చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. కోట్ల రూపాయల కల్తీ మద్యం వ్యాపారం కేసును సిట్టింగ్ హైకోర్టు జడ్జి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కోట్ల రూపాయల స్కాం కు సంబంధించి ఇది సామాన్యులు, మామూలు మనుషులు చేయగలిగే స్కామ్ కాదని, ప్రభుత్వంలో బలమైన వ్యక్తుల అందందండలు ఉంటే తప్ప చేయలేరని అన్నారు. ఇందుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలపై విచారణ చేసి ఎక్కడికి ఈ డబ్బులు చేరాయి అని బయటపెట్టాలి అని డిమాండ్ చేశారు. అసలు సూత్రదారు జనార్దన రావు వెనుక ఎవరున్నారో తెలియాలి అంటే కేసు సిట్టింగ్ హైకోర్టు జడ్జి కి అప్పగించాలని కోరారు. ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడిన వారిపై సిఎం చంద్రబాబునాయుడు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఆయన సాధించిన ఘనకార్యం ఇది కూటమి ప్రభుత్వంలో సాగుతున్న కల్తీల వ్యవహారాలకు నిదర్శనం అన్నారు. సిట్టింగ్ హైకోర్టు జడ్జి తో విచారణ చేయించాలని లేదంటే దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఉడా చైర్మన్ ని కలిసిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు

మదనపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

చైర్మన్ సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లి పట్టణంలో సోమవారం పీకేమ్ ఉడా చైర్మెన్ గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబును తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు కలిశారు. చైర్మన్ కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి డాక్టర్ చేసిన సేవలను గుర్తించి చైర్మన్ పదవి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు, బండి అమర, టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కురవంక పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

కలెక్టర్ చే సర్పంచ్ కు ప్రశంసలు

మదనపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ చలపతి

మండలంలోని కురవంక గ్రామపంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డు దక్కింది. సోమవారం ఈ అవార్డును అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా సర్పంచ్ పసుపులేటి చలపతి అందుకున్నారు. అనంతరం కలెక్టర్ నిశాంత్ కుమార్ సర్పంచ్ చలపతిని అభినందించారు. ఇతర పంచాయతీ సర్పంచులు కురవంకను ఆదర్శంగా తీసుకోవాలని సూచించినట్లు సర్పంచ్ తెలిపారు.పంచాయతీ ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ స్ఫూర్తితో మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.పంచాయతీలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కొరత లేకుండా ఏర్పాటు చేశామన్నారు.. రానున్న రోజుల్లో పంచాయతీ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడమే ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో , పంచాయతీ సెక్రెటరీ మంజుల, పంచాయతీ వర్కర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

అనారోగ్య పరిస్థితులతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన 99 మంది లబ్ధిదారులకు 49,49,044 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను, రాజుపాలెం మండలం గాదెగూడూరు గ్రామానికి చెందిన గోన అభిషేక్ లబ్ధిదారుని 10 లక్షల ఎల్వోసీని ఎమ్మెల్యే నంద్యాల వరదరాల రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్వోసీలు అందిస్తూ తానున్నానని భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ప్రజలందరూ అండగా ఉండాలన్నారు.కూటమి ప్రభుత్వం పేదల మేలు కోరే మంచి ప్రభుత్వమని కష్టకాలంలో అండగా నిలిచే మానవీయ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి,వద్ది బాలుడు,ఘంటసాల వెంకటేశ్వర్లు,నూరి ,కౌన్సిలర్ కమాల్ బాషా ,సోమ బాలయ్య ,లక్ష్మిపేట గురివి రెడ్డి,సానా వెంకట సుబ్బారెడ్డి ,సూర్యనారాయణ రెడ్డి ,సిద్దయ్య ,శ్రీనివాసుల రెడ్డి, పగిడాల సుబ్బారెడ్డి,ఇట్టే సునీల్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

దువ్వూరు అక్టోబర్ 06, ప్రభాతవార్త:

ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను వెంటనే సంబంధిత సిబ్బంది పరిష్కరించాలని తాసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొని ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఎక్కువ మంది రైతులు తమ భూములు ఆన్లైన్ కాలేదని, కొలతలు సక్రమంగా లేవని వినతి పత్రాలు అందజేశారు. వీటిని సంబంధిత విఆర్వోలకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా వీటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శివప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఏపీ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చంద్రశేఖరస్వామి ఆలయంలో స్వామివారికి ఘనంగా పూజలు

రామసముద్రం అక్టోబర్ 6ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దిగువ పేటలో వెలిసిన శ్రీ చంద్రశేఖర్ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయ శుద్ధి చేసి చంద్రశేఖరస్వామి, పార్వతి దేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.స్వామి ని దర్శించు కున్న భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్6 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై రెడ్డి సోమవారం పోరుమామిళ్ల మండలంలోని టపాసుల అమ్మకం కేంద్రాలు, గోడౌన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైర్ క్రాకర్స్ షాపులు, గోదాముల యజమానులు తప్పనిసరిగా సూచనలు పాటించాలి.అన్ని పటాకుల షాపులు లైసెన్స్ పొందిన ప్రదేశాలలోనే ఏర్పాటు చేయాలన్నారు. గోదాములు జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఉండరాదని తెలిపారు. భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వర్షపు నీటి సమస్యను పరిష్కరించండి

బద్వేల్ అర్బన్ ,అక్టోబర్ 6 ప్రభాతవార్త

పట్టణంలో సోమవారం భారీ వర్షం కురిసిన విషయం విధితమే. ఈ మేరకు మున్సిపల్ ఆర్డీవో చంద్ర మోహన్ వర్షపు నీటితో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ,సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఉదయం 6గంటల నుండే సిబ్బందిని అలర్ట్ చేసి ఫీల్డ్ లోకి పంపడం జరిగినది. రాత్రి నుండి కురుస్తున్న వర్షం వలన ఎక్కడెక్కడ సమస్య ఏర్పడిందో అవన్నీ ఈరోజు మధ్యాహ్నం లోపు క్లియర్ చేయడం జరుగుతుందని మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి తెలిపారు. అలాగే ఆర్టీసీ గ్యారేజ్ నందు నిలిచిన వర్షం నీటిని తక్షణమే తొలగించుటకు ఆర్టీసీ డిపో మేనేజర్ సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. సమస్య తీవ్రత అధికంగా ఉన్నచోటికి వెంటనే చేరుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చినుకుల్లోనూ మెరుపులీనుతూ..

సీజన్ ఏదైనా.. ముఖం అందంగా మెరవాలనుకుంటాం. అయితే ఈ వర్షాకాలంలో తడిసినప్పుడు మేకప్ కరుగుతుంది. ముఖమంతా ప్యాచ్‌లుగా కనిపించడంతో ఇబ్బందిగా అనిపిస్తుంది. అలాకాకుండా ఉండాలంటే మేకప్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలంటున్నారు నిపుణులు.

చర్మాన్ని ఈ సీజన్‌లో పొడారనివ్వకుండా జాగ్రత్తపడాలి. వాతావరణం చల్లగా ఉందంటూ నీటిని తీసుకోకుండా ఉండకూడదు. శరీరానికి కావాల్సినంత నీటిని అందించాలి. అప్పుడే చర్మం ఆరోగ్యంగా తేమగా ఉంటుంది. ఇక మాయిశ్చరైజర్ విషయానికొస్తే మిగతా కాలాల్లో వాడే దానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఇది ముఖాన్ని జిడ్డుగా మారుస్తుంది. ఆ తరవాత ముఖంపై వేసే మేకప్‌నూ ప్రభావితం చేస్తుంది. బదులుగా నాణ్యమైన, నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ను ఎంచుకుంటే సరి. ఇది మేకప్‌కు మంచి బేస్ అవుతుంది. చినుకులు పడినప్పుడు కూడా ముఖంపై ప్యాచెస్‌లా కనిపించనివ్వదు. మస్కారా కూడా వాటర్‌ప్రూఫ్ అయితేనే మేలు. కళ్లకు పెట్టిన వెంటనే త్వరగా ఆరుతుంది.

తడికి కరగకుండానూ ఉంటుంది. మేకప్ తీసేయాలనుకున్నప్పుడు గులాబీనీళ్లలోనో కొబ్బరినూనెలోనో ముంచిన దూదితో తేలికగా శుభ్రం చేయొచ్చు.

పౌడర్ ఆధారితంగా... ముఖ చర్మం మృదువుగా మెరిసేలా కనిపించడానికి ముందుగా వేసే ప్రైమర్ విషయంలో మ్యాట్ ఫినిష్ ఇచ్చేదాన్ని ఎంచుకోవాలి. మేకప్ చెరిగిపోకుండా ఇది నిలవగలుగుతుంది. అలాగే మేకప్‌లో క్రీమ్స్ వినియోగంకన్నా పౌడర్ వాడితే మంచిది. ఈ సీజన్‌లో లైట్ వెయిట్ లిక్విడ్ ఫౌండేషన్‌లో ముందుగా కొంచెం వదులుగా ఉండే పౌడర్ కలుపుకోవాలి. మందపాటి ఫౌండేషన్ బ్రష్‌తో తేలికపాటిలేయర్స్‌గా అప్లై చేయాలి. ఈ విధానంలో ముఖం తడిసినా ప్యాచెస్‌లా కనిపించదు. స

తక్కువగా.... లిప్‌స్టిక్ గ్లాసీగా కనిపించేది కాకుండా మ్యాట్ లుక్ ఇచ్చేది తీసుకోవాలి. అనుకోకుండా చినుకుల్లో తడిసినప్పుడు ఇది చెరగకుండా, పెదవులకు న్యూట్రల్ టింట్ ఇస్తుంది. ఎక్కువ సమయ తాజాగా కనిపించేలానూ చేస్తుంది. అంతేకాదు, వర్షాకాలంలో ఎంత తక్కువ మేకప్ వేస్తే అంత మంచిది. చెక్కిళ్లు, గడ్డం, ముక్కు చివర, కనుబొమల మధ్య మానరతం వాటర్‌ప్రూఫ్ కన్సీలర్‌ను బ్రష్‌తో కాస్తంత హైలైట్ చేయగలిగితే చాలు. చివరగా మేకప్ సెట్టింగ్ స్ప్రే తప్పనిసరి. ఇది మేకప్ కరగకుండా కాపాడుతుంది. చినుకుల్లోనూ మెరిసే మోము సొంతమవుతుంది.

అందరికీ స్ఫూర్తి... "స్వచ్ఛ ఆంధ్రా పురస్కారాలు"..

కడప కలెక్టరేట్, అక్టోబర్ 6 : ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్వచ్ఛ ఆంధ్రా పురస్కారాలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సభా భవన్ లో "స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాలు 2025" ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు ప్రభుత్వ విప్, జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జేసీ అదితిసింగ్, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం అమలు చేస్తున్న "స్వచ్ఛ ఆంధ్రా 2025 పురస్కారాలు" ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతున్నాయన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించడం ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామం స్వచ్ఛతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. దైనందిన మన జీవితంలో నిజమైన హీరోలు ఎవరంటే.. పారిశుధ్య కార్మికుల లే.. అని గర్వాంగా చెప్పుకోవాలన్నారు. వారి సేవలు వెల కట్టలేనివని అభివర్ణించారు. స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ అవార్డుల ప్రదానం రాష్ట్రానికే కాదు, దేశానికి ఆదర్శనీయం అన్నారు. ముందుగా రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న వారికి, 48 జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ శుభాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు. స్వచ్ఛ ఆలోచన అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ప్రతి పౌరుడు స్వచ్ఛ ఆంధ్ర సాధన వైపు అడుగులేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. భారత దేశం అంత్యంత వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి రేటుతో ముందుకెళుతోందన్నారు. ఈ తరుణంలో మన చుట్టూ వున్న సమాజాన్ని శుచిగా ఉంచుకోవడంలో ఇంకా వెనుకబడి ఉన్నామని చెప్పుకునేందుకు వెనుకడుగు వేయాల్సి వస్తోందన్నారు. ఈ వ్యత్యాసాన్ని.. సమూలంగా మార్చేసి.. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా, మన జిల్లాను స్వచ్ఛమైన కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వీయ స్వచ్ఛతను పాటిస్తూ.. సమాజాన్ని కూడా స్వచ్ఛంగా ఆరోగ్యవంతంగా ఉంచేలా.. చర్యకు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్వచ్ఛతకు మార్గదర్శకులు మహిళలే అని గుర్తు చేస్తూ.. స్వచ్ఛ సమాజాన్ని నిర్మించడంలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు.

జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంతటా పరిశుభ్రత మరియు పారిశుధ్యాన్ని ప్రోత్సహించడంలో జిల్లాలు, సంస్థలు మరియు వాటాదారుల ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను గుర్తించడానికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025 అవార్డులు అందివ్వడం గర్వకారణం అన్నారు. వివిధ స్వచ్ఛత పరమితులలో పనితీరు మరియు ఇటీవలి స్వచ్ఛతా హీ సేవా ప్రచారం మరియు నెలవారీ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం ఆధారంగా ఈ అవార్డుల ఎంపిక జరిగిందన్నారు. జిల్లా అంతటా స్వచ్ఛత హీ సేవ, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ అవార్డులు జిల్లాలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని, భవిష్యత్తులో జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు అవార్డులు అందుకుంటాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముందుగా అమరావతి నుండి "స్వచ్ఛ ఆంధ్రా 2025 అవార్డుల ప్రదానోత్సవం" కార్యక్రమాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది. అనంతరం గౌరవ అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి.. జిల్లా అవార్డుల ప్రదనోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్.. పురస్కారాలకు ఎంపికైన వారిని అభినందిస్తూ.. వారి సేవలను అభినందిస్తూ అందరితో ఒక్క నిమిషం పాటు కరతాళ ధ్వనులతో కృతజ్ఞతాభివందనలు తెలియజేశారు. అనంతరం అవార్డులకు ఎంపికైన వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను బహుకరించారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించండి మహా ప్రభో

లక్కిరెడ్డిపల్లె; అక్టోబర్ 06; ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లె టౌన్ కు పరిధిలోని కూతవేటు దూరంలో ఉన్న వైయస్సార్ ఎస్సీ కాలనీలో దాదాపు 40 కుటుంబాలు వారు నివాసం ఉంటున్నామని, వైయస్సార్ ఎస్సీ కాలనీలోకి ప్రధాన రహదారి నుండి రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ విషయమై ఇప్పటికే లక్కిరెడ్డిపల్లె తాసిల్దార్ తో పాటు జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. తమ కాలనీ చుట్టుపక్కల ఉన్న పొలాల వారు వారి పొలాలకు కంచ లు ఏర్పాటు చేసుకోవడంతో తాము కాలనీ నుండి రోడ్డు పైకి వెళ్లలేని దుస్థితి నెలకొని ఉన్నదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని విధుల్లో రోడ్లను తవ్వేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి సమయాలలో బయటికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని, ఇప్పటికే పలువురు పాము కాటుకు గురై చికిత్స పొందుతున్నారని వారు పేర్కొన్నారు. తమ గ్రామంలోని విధుల్లో కుళాయిల కొరకు తీసిన కాలువలను పూడ్చివేసి, రోడ్లను బాగు చేసి, తమ గ్రామానికి ప్రధాన రహదారి నుండి కాలనీ వరకు పర్మనెంట్ రోడ్డును ఏర్పాటు చేయాలని పై అధికారులను కోరుతున్నట్లు వారు కోరారు. కాలనీలో వేసిన బోర్ నుండి ప్రతి ఇంటికి కూడా కుళాయి కనెక్షన్ ఇచ్చేలా అధికారులు చొరవ చూపాలని, పార్టీలకు అతీతంగా కులాయి కనెక్షన్లను ఇప్పించాలని వారు కోరారు. పంచాయతీ సిబ్బంది ఇప్పటికైనా కళ్ళు తెరిచి తమ కాలనీలో వీధిలైట్లను ఏర్పాటు చేసి తమ గోడును పట్టించుకోవాలని పలువురు మహిళలు వేడుకుంటున్నారు. తమ కాలనీలోని ప్రతి వీధికి సిమెంట్ రోడ్లను నిర్మించాలని వారు కోరారు.

కాలనీలో పైపులైను కొరకు రోడ్లను తవ్వేసి వదిలేశారు.

ఇంటింటికి కులాయి కనెక్షన్ లు ఇస్తామని, మా కాలనీలో నాలుగు ఇళ్లకు మాత్రమే కులాయి కనెక్షన్లు ఇచ్చి కాలువలు తీసి పుడ్చాకుండానే వదిలేశారు. కాలనీలోకి బండ్లు తిరగలేని పరిస్థితి ఉన్నది. ముసలి వాళ్లు, వీధుల్లో తిరగలేకపోతున్నారు. వీధుల్లోని రోడ్లపై ఎక్కడికక్కడ రాళ్లు అలానే ఉంచారు. చిన్నపాటి వర్షానికి నడవాలంటేనే ఇబ్బందిగా ఉన్నది. కాంట్రాక్టర్ ను అడిగితే తెదేపా నాయకుడు దగ్గరికి వస్తే మిగతా ఇళ్లకు కూడా కులాయి కనెక్షన్లు ఇస్తామంటూ ఉన్నారు. తాగే నీళ్ల వద్ద రాజకీయం చేస్తున్నారు. మా కాలనీ వాసులకు సౌకర్యాలు కల్పించాలి.

పాము కాటుకు గురై చికిత్స పొంది యింటి వద్ద ఉన్నాను

మా కాలనీలో వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి సమయాలలో బయటికి వెళ్ళగా నేను పాముకాటుకు గురై చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్నాను. మా కాలనీలో చీకటి పడిందంటే బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొని ఉన్నది. ఈ విషయం పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించుకున్న ఇప్పటివరకు వీధిలైట్లు ఏర్పాటు చేయలేదు. ముందు బిగించిన వీధిలైట్లు వెలగడం లేదు. చిన్నపిల్లలు ముసలి వాళ్లు రాత్రి బయటికి పోవాలంటే భయభ్రాంతులకు

ఉపాధి హామీ పథకం గ్రామసభ

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో పట్టణం మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు అధ్యక్షతన సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఉపాధి సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ఈ గ్రామ సభ ఉపాధి హామీ పథకానికి సంబంధించినదని ఉపాధి కూలీలు కానీ, రైతులు ఉపాధి హామీ పథకం కింద ఉపయోగాలను తెలుసుకొని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ప్రభుత్వం ఉపయోగించే పథకాలకు అర్హులైన వారందరూ లబ్ధి పొందాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి కింద ఏర్పాటు చేసినటువంటి గ్రామ సభ అని ఈ గ్రామ సభలో ఉపాధి హామీ కింద అనేక పథకాలు ఉన్నాయని అందరూ సద్వినియోగం చేసుకొని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవీంద్రారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, ఉపాధి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

కార్యకర్త భార్య మృతదేహానికి ఘన నివాళి

ఒంటిమిట్ట అక్టోబర్ 06 , ప్రభాతవార్త

ఒంటిమిట్ట మండలం మలకాటి పల్లె గ్రామానికి చెందిన మండల టిడిపి నేత కుమారి శివారెడ్డి తన భార్య కుమారి రేణుకతో ఆదివారం సాయంత్రం కారులో వెళుతుండగా రోడ్డు ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళ్తే ఆదివారం సాయంత్రం కుమారి. శివారెడ్డి తన భార్య పిల్లలు కుటుంబీకులతో కలిసి మల్లీ పెల్లి వేడుకలకు అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నల్ల తిమ్మాయ పల్లె గ్రామానికి కారులో వెళ్తున్న నేపథ్యంలో సదరు మండలం నడింపల్లి గ్రామం పరిసరాలకు వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న టిప్పర్ వాహనం తన కారును ఢీ కొట్టడంతో తన భార్య కుమారి .రేణుకకు బలమైన గాయాలై మృతి చెందడం జరిగింది. శివారెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. మిగిలిన వారికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. మృతురాలి పార్థివ దేహాన్ని పంచనామా చేసిన అనంతరం స్వగ్రామమైన మలకాటిపల్లి గ్రామానికి కుటుంబీకులు తీసుకురావడం జరిగింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జ్ చమర్తి .జగన్మోహన్ రాజు ఆ గ్రామానికి చేరుకొని కుమారి .రేణుక పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించాడు. కుటుంబీకులను ఓదార్చడం జరిగింది. దహన సంస్కారాలలో పాల్గొని ఆమె లేని లోటు తన కార్యకర్తకు పిల్లలకు కుటుంబానికి ఎవరు తీర్చలేమని మనోధైర్యాన్ని భగవంతుడు ఇవ్వాలని ఆయన కోరుకోవడం జరిగింది. తన కార్యకర్త శివారెడ్డి పార్టీ అభివృద్ధికి ఎప్పటికీ చేదోడు వాదోడుగా ఉండే ఆయన కుటుంబంలో దుర్ఘటన చోటు చేసుకోవడం ఎంతో దిగ్భ్రాంతి కలిగిస్తూ ఉందని స్పష్టం చేయడం జరిగింది. దహన సంస్కారాలలో మండలానికి చెందిన కూటమి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

రామసముద్రం,అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో మండల కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సందర్భంగా వీరు మాట్లాడుతూ పంచాయతీలలో సామిత్వ సర్వే వేగవంతం చేయాలని, సచివాలయ సిబ్బంది తప్పకుండా ఉదయం 10 గంటల హాజరై, సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించి, హాజరు పట్టికలో లో నమోదు చేయాలని తెలియజేశారు.అదేవిధంగా ఇంటి పన్నులను కట్టించుకోవాలని, గ్రామాలలో తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి చెత్త సంపద తయారీ కేంద్రం తరలించి శానిటేషన్ చేయాలని తెలియజేశారు. వాటర్ ట్యాంక్‌లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, సమస్యలపై సచివాలయాలకు వచ్చే వారితో సమయస్ఫూర్తితో మర్యాదగా ప్రవర్తించి, సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

టిటిబైక్ ప్రమాదం దంపతులు దుర్మరణం

రామసముద్రం అక్టోబర్6 ప్రభాతవార్త

కోలార్ జిల్లా శ్రీనివాసపుర తాలూకా సున్నకళ్ళు క్రాస్ వద్ద జరిగిరోడ్డు ప్రమాదంలో దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. టిటి వాహనం మరియు ద్విచక్ర వాహనం మధ్య ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీస్ లు తెలిపిన వివరాలు అన్నమయ్య జిల్లా కమ్మవారిపల్లె గ్రామపంచాయతీ యర్రబోయన పల్లె గ్రామానికి చెందిన రామాంజులు (36), కలావతి (27)గా గుర్తించారు. దంపతులు కూలి పనుల కోసం తమ స్వగ్రామం నుండి బెంగళూరుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. ఈ సమయంలో సున్నకళ్ళు క్రాస్ వద్ద వేగంగా వచ్చిన టిటి వాహనం వారి బైక్‌కి ఢీకొనడంతో, దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. దంపతులు బెంగళూరులో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని సమాచారం. వీరికి ఇద్దరు పిల్లలు కలరు.ఈ ఘటన రాయల్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకోగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఎర్రకోట గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

రామసముద్రం,అక్టోబర్6,ప్రభాతవార్త

రామసముద్రం మండలం,ఎలవానెల్లూరు గ్రామ పంచాయతీ,ఎ. కొత్తూరు గ్రామంలోని రోడ్ సమీపాన వున్న ఎర్రకోట గంగమ్మ ఆలయంలో సోమవారం ఎర్రకోట గంగమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కులశేఖర్ స్వామి,అనిల్ స్వామి, బాబు స్వామి, వేద మంత్రాల నడుమ, హోమం నిర్వహించి,నూతన ఎర్రకోట గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆలయ పూజారి యువరాజ్ మాట్లాడుతూ 41రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

ఓటు చోరీకి చెక్ - రాజ్యాంగ రక్షణ మా ధ్యేయం

వేంపల్లి: అక్టోబర్ 06 (ప్రభాత వార్త):

ఓటు దొంగ గద్దె దిగు" అనే నినాదాలతో ప్రజల వద్దకు కాంగ్రెస్ వెళ్లి ఓటు చోరీల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి,వేంపల్లి మండల అధ్యక్షులు బీగాల రామకృష్ణ తెలిపారు. వేంపల్లిలో ఓటు చోరికి వ్యతిరేకంగా జరిగిన సంతకాల సేకరనలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలపడాలంటే ఒక్కో ఓటు విలువను కాపాడాలి, ఎన్నికల్లో జరుగుతున్న ఓటు చోరీలు దేశ భవిష్యత్తుకు ముప్పు, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు"ఓటు చోరీని అరికడదాం"రాజ్యాంగాన్ని కాపాడుకుందాం" అనే శక్తివంతమైన నినాదాలతో ఉత్సాహం నెలకొంది. ప్రజలే కాంగ్రెస్ బలం, ప్రజలే మా ఆశయం అని స్పష్టం చేస్తూ కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రవి కుమార్, రసూల్, అనిల్, లక్ష్మీ రెడ్డి, భాస్కర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

140 మందికి వాహన మిత్ర ప్రయోజనం

పెద్దమండెం అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని 140 మంది ఆటో క్యాబ్ నిర్వాహకులకు ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా 15000 రూపాయలు అందించింది దీంతో ఆటో నిర్వాహకులు సంబరాలు జరుపుకున్నారు గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అదనంగా ఆటో నిర్వాహకులకు ప్రోత్సాహకాన్ని అందించినట్లు వారు తెలిపారు కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో అధికారం చేపట్టి 15 నెలల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అదనంగా వాహన మిత్రను అందించిందని మండల అధ్యక్షుడు జిట్టా రమణ పేర్కొన్నారు తెలుగు దేశం పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సాటి ఎవరూ లేరన్నారు ఈ కార్యక్రమంలో వాహన మిత్ర నిర్వాహకులు కూటమి నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి నిల్ అవినీతి ఫుల్‌లా సర్పంచ్ తీరు

ప్రొద్దుటూరు అక్టోబర్ 6 ప్రభాతవార్త

కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ కొని రెడ్డి శివ చంద్రారెడ్డి తీరు అభివృద్ధి నిల్ అవినీతి ఫుల్ లా ఉందని ఎంపిపి శేఖర్ యాదవ్ విమర్శించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లోని ఛైర్మన్ చాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి తాను సర్పంచిగా కొత్తపల్లె పంచాయతీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేశానని పేర్కొంటారని, బృందావనం చేశానని చెబుతారని కానీ పంచాయతీలో జరిగిన అభివృద్ధి అమృత నగర్, వివేకానంద నగర్, ప్రకాష్ నగర్, తదితర ప్రాంతాల్లో తమ వైసీపీ పార్టీ పాలనలో జరిగినదే తప్పా శివ చంద్రారెడ్డి చేసినదేమీ లేదని, కేవలం ఆయన మాత్రం బాగా అభివృద్ధి చెందారని విమర్శించారు. మైదుకూరు రోడ్డు విస్తరణ చేసి కాల్వలు సరైన ప్రణాళిక లేకుండా నిర్మించారని, దీని వలన రోడ్ల పైనే మురుగు నీరు, వర్షం నీరు పారుతోందని విమర్శించారు. రోడ్డు విస్తరణ లో ఆయనకు సహకరించిన వారి విషయంలో ఒకలా, సహకరించని వారి విషయంలో మరోలా వ్యవహరించారని విమర్శలు వున్నాయన్నారు. తానే శివ చంద్రారెడ్డి కి కొత్తపల్లె పంచాయతీ పరిధిలో 50 సమస్యలు చెబుతానన్నారు. కనీసం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న రూముల తొలగింపు లో నిజాయితీ నిరూపించుకోవాలని సూచించారు. పబ్లిసిటీ గురించి వదిలి శివ చంద్రారెడ్డి ప్రజా సేవలో వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు ముని రెడ్డి పాల్గొన్నారు.

టిడిపికి పట్టిన గ్రహణం వీడింది

పెద్దమండెం అక్టోబర్ 6 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి పట్టిన శని గ్రహణం వీడిందని పెద్దమండెం టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా రమణ అన్నారు. ఇందుకు కూటమి నేతలు డీజేలు నిర్వహించి బాణాసంచాలు పేల్చే డ్రమ్ముల వైద్యాల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. టిడిపి అధికారం చేపట్టి 16 నెలలు అయినప్పటికీ తమ్ముళ్ళపల్లి నియోజకవర్గంలో వైసీపీ హవానే కొనసాగుతూ వచ్చింది ఇందుకు ప్రధాన కారణం తంబళ్లపల్లె ఇంర్జ్ జై చంద్రారెడ్డి కారణమని ఎన్నోమార్లు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోయిందని తెలుగు తమ్ముళ్లు వాపోయారు అయినప్పటికీ దేవుడు కరుణించి నకిలీ మద్యం కేసులో వైసిపి కోవర్టుగా వ్యవహారాలు చేస్తూ నేడు నకిలీ మద్యం కేసులో జై సోనా రెడ్డిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. దీంతో 16 నెలలుగా పార్టీ అధికారంలో ఉన్న ఏమీ చేయలేని నిస్సాయ స్థితిలో తెలుగు తమ్ముళ్లు కొట్టుమిట్టాడుతూ వచ్చారు ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లందరూ పెద్దమండెం బస్టాండ్ నందు సంబరాలు జరుపుకున్నారు అనంతరం టిడిపి జెండాలు చేత పట్టి పురవీధుల గుండా తిరుగుతూ మాజీ ఎమ్మెల్యే జి శంకర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం అధికారులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు జనసేన కార్యకర్తలు మైసూర్ శ్రీనివాసులు సర్పంచ్ నటరాజ్ నాయక్ చింటూ రెడ్డి భాషా నారా శ్రీనివాసులు ఆశ్రఫ్ ధనుంజయ్ నాగూర్ వలి కృష్ణారెడ్డి ఖయ్యూం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు

కారు ఢీకొని రైతు మృతి

కురబలకోట అక్టోబర్ 6 ప్రభాతవార్త

కురబలకోట మండలం దోమన్న బావి సర్కిల్లో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా ఇద్దరికీ గాయాలయ్యాయి. ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ కథనం మేరకు మండలంలోనివరిపల్లికు చెందిన రఘునాథ రెడ్డి (55) మరో ఇద్దరితో స్థానికంగా ఉన్న సచివాలయానికి వేలిముద్రలు వేయడానికి వచ్చి ఈ ప్రమాదాన్ని గురయ్యారు. ఈ ప్రమాదంలో ఉష, కుమారుడు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఎగ్జిబిషన్ నిర్వాహకుల నిలువ దోపిడీ

ప్రొద్దుటూరు అక్టోబర్ 6 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్న మున్సిపల్ ఎగ్జిబిషన్ లో అధిక రేట్లతో నిర్వాహకులు ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు ముని రెడ్డి మండిపడ్డారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ చాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ గెజిట్ ప్రకారం ఎగ్జిబిషన్ టికెట్ పెద్దలకు ..35, పిల్లలకు ..20 రూపాయలు వుండగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు దసరా పర్వదినం రోజు పెద్దలకు 100, పిల్లలకు 80 రూపాయలు, మరుసటి రోజు నుంచి పెద్దలకు 80, పిల్లలకు 50 రూపాయలతో విక్రయిస్తున్నారని వివరించారు. ఈ విషయమై తాము కమిషనర్ ను సంప్రదించినా చర్యలు శూన్యమన్నారు. అదే విధంగా ప్రభుత్వాధికారులు అవినీతి చేయరాదని ప్రమాణాలు చేయించే ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కూడా ఆయన శిష్యులైన ఈ ఎగ్జిబిషన్ నిర్వాహకులను కట్టడి చేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. గత సంవత్సరం ఆయన శిష్యుడైన ఎగ్జిబిషన్ నిర్వాహకుడు మున్సిపాలిటీకి దాదాపు 36 లక్షలు ఎగనామం పెట్టారని, కనీసం ఈ సంవత్సరమైనా మున్సిపాలిటీకి రావాల్సిన 2.25 కోట్ల రూపాయలు మున్సిపాలిటీకి వచ్చేలా చూడాలని తెలిపారు. టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి దీనిపై స్పందించకపోవడమేమిటని ప్రశ్నించారు. ఇటీవల మైదుకూరు రోడ్డు విస్తరణ నిర్వహించారని, ఇంతలోనే రాత్రి పడిన వర్షానికి ఉదయం 11 గంటల ప్రాంతంలో కూడా రిలయన్స్ పెట్రోల్ బంక్ జలమయమైన విషయం గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రికుంటపల్లెలో రీ సర్వే ప్రారంభం

కలికిరి, అక్టోబరు 6, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వారి భూములకు శాశ్వత భూ హక్కు కల్పించేందుకు అమలు చేసే రీ సర్వే కార్యక్రమం సోమవారం మర్రికుంటపల్లె పంచాయతీలో డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణారెడ్డి పర్యవేక్షణలో ప్రారంభమైంది. కలికిరి మండలంలో 14 గ్రామ పంచాయతీలలో ఇప్పటికే 13 గ్రామ పంచాయతీల్లో భూ రీ సర్వే కార్యక్రమం పూర్తయింది. మిగిలి ఉన్న పంచాయతీల్లో సోమవారం ప్రారంభించారు. మర్రికుంటపల్లెలో రైతులకు సంబంధించిన భూములు, ప్రభుత్వ భూములు అన్ని కలిపి 5వేల ఎకరాలున్నాయి. ఆ భూములను 18 ఖండాలుగా విభజించి 5 టీంలు రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వం నియమించింది. సోమవారం డిప్యూటీ తహసీల్దార్ స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరాం, వీఆర్వో సురేష్‌కుమార్‌రెడ్డిలు రీ సర్వేలో పాల్గొన్నారు. సోమవారం ఒక్క రోజే 125 ఎకరాలు రైతుల భూములు పర్యవేక్షించి వీఆర్వోలు రీ సర్వే చేశారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దారు రైతులకు సూచించారు. మరో పక్క రీ సర్వే తేదీలు నోటీసుల ద్వారా రైతులకు అందిస్తూ రీ సర్వేలో పాల్గొనే డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డి, వీఆర్వో సరేష్‌కుమార్‌రెడ్డిలు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సామిత్ర సర్వేని సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి, అక్టోబరు 6, ప్రభాతవార్త:

సామిత్ర సర్వేని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి వాసనూరి గంగాదేవీలు ప్రజలకు సూచించారు. సోమవారం మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో సామిత్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిని, ఇంటి స్థలాలు పరిశీలించి సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు శాశ్వత ఇంటి హక్కుతో పాటు ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి గంగాదేవి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సుజాత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మండల స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలు

లక్కిరెడ్డిపల్లి ; అక్టోబర్ 06 ; ప్రభాతవార్త

ఈ నెల 8 9 తేదీలలో లకిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జానపద నందు మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ మండల కోఆర్డినేటర్ పి చక్రపాణి ఒక ప్రకటన తెలిపారు జాంద్రపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో కబడ్డీ కోకో వాలీబాల్ బ్యాట్మెంటన్ చెస్ యోగ క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ పోటీలు ఎంపికైన వారిని తొమ్మిదో తేదీన అదే పాఠశాల నందు ఆథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి వాటిలో కూడా ఎంపిక చేస్తారని ఆయన తెలిపారు.

పేకాట స్థావరాలు పై దాడి

నిమ్మనపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ, మదనపల్లి డి.ఎస్.పి ఆదేశాల మేరకు నిమ్మనపల్లి మండలం లోని దిగువపల్లిలో సోమవారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో నిమ్మనపల్లి ఎస్ఐ తిప్పేస్వామి, పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో 20850 రూపాయలు, ఏడు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

ప్రభుత్వ పథకాలు సత్వరమే ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నిమ్మనపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలు సత్వరమే ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో రమేష్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నరసింహులు అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో పాల్గొన్నారు. ఎంపీపీ అజెండాలోని ముఖ్య అంశాలను పలువురికి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు, ఎంఈఓ పద్మావతమ్మ, నారాయణ, ఇంజనీర్లు నాగరాజు మిథున్ చక్రవర్తి, ఎస్ఐ తిప్పేస్వామి, పోలీస్ సిబ్బంది, ట్రాన్స్కో అధికారులు పాల్గొన్నారు.

మానవత్వమే మతమని చాటిన ...

ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఓబులేసు అనారోగ్యం చేత మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు గడిచినా బందువులు ఎవరు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అహమ్మద్ హుస్సేన్, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటాలక్షుమ్మ,సుమన్ బాబు,ప్రసన్న కుమార్,సురేష్ తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

రోటరీ కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థ రోటరీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణం గాంధీరోడ్డులోని స్టేట్ బ్యాంక్ ప్రక్కన రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించబడే రోటరీ కంటి ఆసుపత్రి నందు లేటెస్ట్ మిషనరీ అధునాతనమైన ఆపరేషన్ థియేటర్ 20 మంది సిబ్బంది అనుభవజ్ఞులైన ఇద్దరు ఫ్యాకో సర్జన్స్ సేవల ద్వారా మధుమేహ(షుగర్) వ్యాధి గ్రస్తులకు మరియు 60 సంవత్సరముల వయస్సు పైబడిన వారందరికీ ప్రతి శుక్రవారం మరియు శనివారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు చేయబడునని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ నేత్రాలను ఆరోగ్యంగా కాపాడుకోవాలని రోటరీ కంటి ఆసుపత్రి ప్రెసిడెంట్ కోటా శివకుమార్ సెక్రటరీ, ఎంవిఎన్ ప్రభులు తెలిపారు.సేవాభావంతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాల్సిందిగా వారు కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 08564 247012 మొబైల్ నెంబర్ 6303 448294

మందకృష్ణ పర్యటన విజయవంతం చేయండి

పీలేరు అక్టోబర్ 6 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా మందకృష్ణ మాదిగ ఈనెల 16వ తేదీన అన్నమయ్య జిల్లాకు విచ్చేయుచున్నారని ఈ పర్యటన విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోట డానియల్ మాదిగ, జిల్లా అధ్యక్షులు యర్రంవారి పల్లి రవీంద్ర మాదిగ తెలిపారు. సోమవారం పీలేరులో స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ, విహెచ్పిఎస్ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోట డానియల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యర్రంవారిపల్లి రవీంద్ర మాదిగలు మాట్లాడుతూ అన్ని మండల గ్రామ కమిటీలు నిర్మాణాన్ని బలోపేతం చేసుకుంటూ సామాజిక ఉద్యమాల నేత రాయలసీమ జిల్లాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు ఘన స్వాగతం పలకాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ రామ మోహన్ రెడ్డి, వీహెచ్పీఎస్ నాయకులు వెంకటేష్ ,అమర్నాథ్ రెడ్డి, పీలేరు నియోజకవర్గం కో ఇన్చార్జ్ ముల్లంగి రెడ్డప్ప, కె.వి పల్లి మండలం అధ్యక్షులు రాము, యూత్ ప్రెసిడెంట్ రాజేష్, సీనియర్ నాయకులు వెంకటరమణ, కలకడ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వంగిమల హరినాథ్, ఎమ్మెస్ పి నాయకులు వర్ల రెడ్డయ్య, పీలేరు మండల అధ్యక్షులు గండికోట రెడ్డి కుమార్, సీనియర్ నాయకులు వెంకటరమణ, జీఎం రమణ,యువ నాయకులు అన్నవరం, చంద్రయ్య, కలికిరి మండలం అంజి, ఎం ఈ ఎఫ్ రవి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

రస్తా కబ్జాపై తాసిల్దార్‌కు ఫిర్యాదు

సిద్ధవటం అక్టోబర్ 6 ప్రభాతవార్త

పంట పొలాల్లోకి వెళ్లే రాస్తాను కబ్జా గురైందని మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో రైతు ఫిర్యాదు చేశాడు సిద్దపటం రెవెన్యూ సర్వేనెంబర్3/2 నందు 30 సెంట్లు స్థలంలో రైతులు పంట పొలాల్లోకి వెళ్లేందుకు అధికారులు రహదారిని నిర్ణయించారని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రైతు సిద్దయ్య మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా రైతు సిద్దయ్య మాట్లాడుతూ ఓబుల్ రెడ్డి అనే వ్యక్తి తన పొలం ఆనుకొని ఉన్న రాస్తాను జెసిబి యంత్రంతో తవ్వకాలు జరిపి రైతులు పొలాల్లోకి వెళ్లకుండా అన్యాక్రాంతం చేశాడని గతంలో 30 సెంట్లు స్థలాన

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

రాయచోటి అక్టోబర్ 6 ప్రభాతవార్త

రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నుండి ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి , ప్రొఫెసర్, ఆర్కే వ్యాలీ హాజరై విలువైన సూచనలు అందించారు. అలాగే విశిష్ట అతిథిగా డాక్టర్ జి.ఎన్. వివేకానంద పాల్గొని ఉపాధ్యాయుల అభివృద్ధి, ప్రాధాన్యతపై వివరణాత్మకంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ సి.హెచ్. రత్నకుమారి, మాట్లాడుతూనేటి విద్యా వ్యవస్థలో బోధన విధానాలు వేగంగా మారుతున్నాయని, ఫ్యాకల్టీ సభ్యులు సాంకేతికతతో పాటు సృజనాత్మకతను కలగలిపి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. బోధకులు నిరంతర అభ్యాసంతో, పరిశోధన దృష్టితో తమ జ్ఞానాన్ని విస్తరించుకోవడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రేరేపించగలరని తెలిపారు.డాక్టర్ జి.ఎన్. వివేకానంద మాట్లాడుతూ, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా ఉపాధ్యాయులు కొత్త బోధనా విధానాలు, పరిశోధనాపరమైన దృక్కోణం, మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనా పద్ధతులు నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యాసంస్థల్లో అకడమిక్ నాణ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కళాశాల యజమాన్యం ఫ్యాకల్టీ మరియు విద్యార్థుల ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ లెర్నింగ్ టూల్స్, మరియు రీసెర్చ్ ఆధారిత బోధనను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ FDP నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిధుల మంజూరుకు సహకరించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన్ రావు కి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణయ్య కి, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రశాంతి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్‌లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని చురుకుగా స్పందించారు. కార్యక్రమాన్ని నీదీశి సమన్వయకర్త డాక్టర్ ఏ. నరేష్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి సుమారు 38 మంది అధ్యాపకులు హాజరయ్యారని తెలియజేశారు.అంతిమంగా, పాల్గొన్న ఫ్యాకల్టీ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు తమ బోధనా నైపుణ్యాల పెంపుదలకు, విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించడంలో ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

స్వచ్ఛఆంధ్ర పురస్కారాలు పొందిన వారిని అభినందించిన మున్సిపల్ కమిషనర్

బద్వేలు అర్బన్ ,అక్టోబర్ 6, ప్రభాత వార్త

స్వచ్ఛాంధ్ర పురస్కారాలు 2025 లో భాగంగా బద్వేల్ పురపాలక సంఘం లోని గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న మడక లవారిపల్లె గాంధీ నగర్ గ్రామ సమాఖ్య లోని నూరియా మహమ్మద్ స్వయం సహాయక సంఘ సభ్యురాలు జమీలున్ కు మిద్దె తోటల పెంపకం నందు అవార్డు పొందారు. అలాగే బద్వేల్ పురపాలక సంఘంలో పారిశుద్ధ కార్మికురాలుగా పనిచేస్తూ జాంబవతి నగర్ లో నివాసం ఉంటున్న గంటా భాగ్యమ్మకు ఉత్తమ స్వచ్ఛ వారియర్స్ అవార్డు పొందారు... వీరికి సోమవారం జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి వారికి అభినందనలు తెలిపారు

వైసిపిస్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వాకమల్ల రాజగోపాల్ రెడ్డి బద్వేల్ మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా గాజుల పల్లె కేశవరెడ్డి

బద్వేల్ అర్బన్ అక్టోబర్ 06 ప్రభాతవార్త :

వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా గౌరవ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు యం,పి వైయస్ అవినాష్ రెడ్డి ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ సూచనలు మేరకు మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డిని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా, అలాగే మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా గాజులపల్లె కేశవరెడ్డిని నియమించినట్లు సోమవారం పలువురు నాయకులు తెలియజేశారు, వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమితులైన మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గాజుల పల్లె కేశవరెడ్డి ఇరువురిని ఎంఆర్ఎఫ్ టైర్స్ డీలర్ రమణారెడ్డి, గుర్రంపాటి తిరుపాల్రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి,పుత్త శ్రీరాములు, ఏరియా కన్వీనర్ పంగా చెన్న కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బి,వి సుబ్బారెడ్డి, మాజీ రూపంపేట్ శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మడకల రఘురామిరెడ్డి, నాగలకుంట్ల వివేక్ రెడ్డి,, వేముల సుబ్బరాజ, మురళి, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి గుర్రంపాటి పోలిరెడ్డి, బెల్లం సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, మాల్యాద్రి, నరసింహ పూలభాషతోపాటు పలువురు వారిని మర్యాదపూర్వకంగా కలిసి గజమాల, శాలువాలతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, గాజులపల్లె కేశవరెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీలో వారి చేసిన సేవలను గుర్తించి వారికి నూతనంగా అది స్థానం నుంచి పదవులు రావడం ఎంతో సంతోషకరమని పలువురు వారి సేవలను ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాకమల్ల రాజగోపాల్ రెడ్డి

గాజుల పల్లె కేశవరెడ్డి

అర్జీదారులు సంతృప్తి చెందేలా

నాణ్యమైన పరిష్కారం చూపాలి

కడప కలెక్టరేట్, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పాత పిజిఆర్ఎస్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిరక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులతో పీజిఆర్ఎస్ పెండింగ్ అర్జీల పై సమీక్ష చేశారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

మానవ హక్కుల పై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి

ప్రొద్దుటూరు అక్టోబర్ 6 ప్రభాతవార్త

దేశంలో ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని మానవ హక్కులు కాపాడుకోవాలంటే హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ మహమ్మద్ షా షేక్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక బిఎంఎః కళ్యాణ మండపంలో ఏపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ షేక్ జైనుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు తెలుసుకోవడం ప్రతి ఒక్కరి విద్య అని చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన పెంచుకోవాలని సూచించారు ప్రజాసేవ చేయడానికి హ్యూమన్ రైట్స్ సరైన వేదిక అని పేర్కొన్నారు. సామాన్యులకు న్యాయం చేసేలా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పనిచేస్తుందని తెలిపారు సమస్యల పరిష్కారంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముందుంటుందని అన్నారు. ప్రొద్దుటూరులో ఈ సంస్థ ద్వారా సామాన్యులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు సుంకేసుల బాదుల్లా మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగిన ప్రజాసేవకాంక్షి చేయగలిగిన వ్యక్తి షా అని కొనియాడారు. సినీ నటుడు దావూద్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని ఇందులో వివిధ శాఖలు ఉన్నాయని వాటిలో కొన్ని కలుషితం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వాటి నివారణకు చర్యలు చేపట్టాలన్న సామాన్య మానవులు చేయలేని స్థితిలో ఇటువంటి సంఘాలు ఏర్పడి ప్రజాసేవలో ముందు ఉండటం అభినందనీయమన్నారు ఈ సంస్థను ప్రొద్దుటూరులో సామాన్యులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. కేవలం న్యాయంగా ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ఆయన సూచించారు క్రింది స్థాయి నుంచి మన సంస్థ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని నిబద్ధతతో పనిచేసేవారు ఈ సంస్థలోకి రావాలని ఆయన కోరారు తాను కూడా చాలా చిన్నస్థాయి నుంచి ఎదిగానని చిన్న తరహా వ్యాపారులు పేద మధ్యతరగతి ప్రజా సమస్యలపై రాజ్యం లేని పోరాటం చేస్తున్నామని తెలిపారు నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్‌లో ఎన్నో వ్యయ ప్రయాసుల కోర్చి సమస్యలు పరిష్కరించామని మహమ్మద్ షా ఈ సందర్భంగా తెలిపారు ముందుగా ఈ కార్యక్రమంలో జై డాన్స్ అకాడమీ చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున సేవా తత్పరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో ఆందోళనలో రైతాంగం

రాజుపాలెం, అక్టోబర్ 06, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుండి కురిసిన భారీ వర్షంతో పంట పొలాలన్నీ కుంటలను తలపించాయి. సాగు చేసిన పంటలు మునకకు గురయ్యాయి. వంకలు, వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కుదేలైన రైతాంగం తేరుకొని రబీ సీజన్లో మినుము పంటను సాగు చేశారు. సాగు చేసిన పంట మొలకెత్తి మొలకెత్తక మునుపే భారీ వర్షం కురవడంతో పంటకు నష్టం జరుగుతుందని రైతాంగం ఆందోళన చెందుతున్నది. శెనగ పంటకు సిద్ధమవుతూ బీడు భూములు సాగు చేస్తూ ఎరువులు విత్తే అదును లో ఈ వర్షం నష్టం, కష్టాన్ని మిగిల్చుతుందని రైతుల్లో ఆందోళన మొదలైంది. మండల పరిధిలోని నల్లవాగు, ఉండ్రవాగు ఉప్ప వాగు, కుందర వాగు ఉప్పొంగి వాగు పరివాహక ప్రాంతాలన్నీ మునకకు గురయ్యాయి. ఈ ఏడాది వర్షాలు అధికంగా కురుస్తున్నందువల్ల మండల వ్యాప్తంగా నల్ల రేగడి భూములలో వ్యవసాయ సాగు ఖర్చులు పెరుగుతున్నాయని రైతులు వాపోతున్నారు.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్ఫటిక లింగం శివాలయంలో స్వామి వారికి విశేష పూజలు

బద్వేల్ అర్బన్ అక్టోబర్ 06 ప్రభాత వార్త :

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్ త్యాగరాజు కాలనీలో వెలిసిన శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి స్ఫటిక లింగం శివాలయంలో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం తోపాటు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు,అలాగే స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్న ప్రసాద కార్యక్రమాన్ని శ్రీ కాశీ విశ్వేశ్వర సేవా ట్రస్ట్ తరఫున పలువురు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు, స్వామివారికి అభిషేకం ఉభయదాతలుగా విద్యుత్ శాఖ ఎంప్లాయ్ గణమంతు రమేష్ కుమార్ శ్రీమతి లక్ష్మి దేవి కుమారుడు దినేష్ కుమార్, కుమార్తె చరణి కుటుంబ సభ్యులు స్వామివారికి అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువ పూలమాలలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు, అలాగే స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షులు రామణ బోయిన మురళి యాదవ్, గౌరవ అధ్యక్షులు న్నవకెల పెద్దపోలి రెడ్డి, వైస్ చైర్మన్ పోకల రమణారెడ్డి, కమిటీ సభ్యులు గాజుల నర్సింహులు (బాబు) పామూరు వెంకటేశ్వర్లు, దుద్దుకూరు సత్యనారాయణ, తుపాకుల సాయితరుణ్, గొడ్లవిట్టి బాలసుబ్రమణ్యం, లాటురి నాగరాజ్ సింగ్, ఆవులేటి వెంకటసుబ్బయ్య, బసవి ఆదెయ్య, ఆవుల వెంకటరమణ, మరియు కమిటీ సభ్యులు పలువురు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పికేఎం ఉడా చైర్మన్ గా బిఆర్ సురేష్ బాబు ప్రమాణ స్వీకారం

మదనపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

పికేయం (పలమనేరు, కుప్పం,మదనపల్లి) అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా డాక్టర్ బి ఆర్.సురేష్ బాబు ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. సోమవారం మదనపల్లి పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయంలో ఉన్న పికేఎం ఉడా కార్యాలయంలో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉడా అధికారులు సురేష్ బాబు చేత చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. హాజరైన ఎమ్మెల్యేలు మాట్లాడుతూ నీతి,నిజాయితీ, నిబద్ధత, మంచి,మర్యాదలు, రాజకీయ విలువలు తెలిసిన వ్యక్తిగా సురేష్ బాబు గుర్తింపు తెచ్చుకున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, నారా భువనేశ్వరమ్మ చైర్మన్ గా అవకాశం ఇచ్చారన్నారు. విద్యావంతుడైన బిఆర్ సురేష్ బాబు ఎంసెట్ లో రాష్ట్రవ్యాప్తంగా 10వ ర్యాంకు సాధించారని, తరువాత డాక్టర్ వృత్తిలో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ గుర్తింపు పొందారున్నారు. తన తండ్రి బిఆర్ దొరస్వామి నాయుడు 1978లో కుప్పం ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. రెస్కో చైర్మన్ గా, సమితి ప్రెసిడెంట్ గా కుప్పం ప్రజలకు సేవ చేశారన్నారు. బి ఆర్ డి సేవా సంస్థ ద్వారా గత అనేక సంవత్సరాలుగా కుప్పం ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఈయన మంచితనం, రాజకీయ విలువలు గుర్తించి ఎంతో కీలకమైన పీకేయం ఉడా చైర్మన్ గా అవకాశం ఇచ్చారని తెలిపారు. కుప్పం నియోజకవర్గంతో పాటు ఈ పరిధిలోకి వచ్చే పలమనేరు, పుంగనూరు,మదనపల్లి,తంబళ్లపల్లి నియోజకవర్గాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఉడా పరిధిలోకి వచ్చే ఐదు నియోజకవర్గాలను సమానంగా భావించి రియల్ ఎస్టేట్ పరంగా అభివృద్ధి చేసి, ప్రజలకు విలువైన సేవలు అందించాలని కోరారు. పీకేయం ఉడా చైర్మన్ బి ఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకుల సమక్షంలో తాను ప్రమాణస్వీకారం చేయడం సంతోషంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఐదు నియోజకవర్గాల ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన తెలుగు దేశం అధిష్టానానికి ఎప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా అన్ని నియమ నిబంధనలు పాటించి ఉడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిడిపి నాయకులు ఆర్జే వెంకటేష్, సీడ్స్ మల్లికార్జున నాయుడు, ఎస్ ఏ మస్తాన్, రాటకొండ మధుబాబు, ఆర్కే రామకృష్ణ, కంచర్ల శ్రీనివాసులు నాయుడు, చింటూ, సీడ్ మల్లికార్జున నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, కేశవరెడ్డికి పలువురు నాయకులు ఘన సన్మానం

బద్వేల్ అర్బన్ అక్టోబర్ 06 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ సూచనల మేరకు బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్నటువంటి వాకమల్ల రాజగోపాల్ రెడ్డిని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అలాగే బద్వేల్ మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా గాజుల పల్లె కేశవరెడ్డిని నియమించారు, వారికి సోమవ్నార సాయంత్రం వైయస్సార్సీపి సీనియర్ నాయకులు గోపిరెడ్డి స్కూల్ కరస్పాండెంట్ పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి నందిపల్లి విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ బొమ్ము కృష్ణారెడ్డి,అలాగే వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గానుగపెంట రమేష్ బాబు తో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో 7,వార్డు కమిటీ అధ్యక్షులు రొయ్యల కృష్ణ, కార్యదర్శి నాగేంద్ర కుమార్, జిల్లా మత్స్యకార సొసైటీ మాజీ అధ్యక్షులు వెంకటరమణ, 7వ వార్డు మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇమామ్ హుసేన్, ప్రబలవీటి సురేష్, వెంకటేశ్వర్లు తో పాటు పలువురు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

మదనపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

మదనపల్లి రూరల్ మండలం, కోళ్లబైలు గ్రామపంచాయతీలోని సర్వేనెంబర్ 599/123456లో ఉన్న 9.15 ఎకరాల భూములు అనేక సంవత్సరాలుగా మా ఆధీనంలో ఉన్నట్లు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి ఎరుకల ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీ నాయకులు విన్నవించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎరుకల ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీ నాయకులు పి. బొజ్జప్ప, వేమ నారాయణ, కోనయ్య, రెడ్డి రమణ, ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, కొల్లాయప్ప, వెంకటప్ప, హనుమంతు, ఆనంద, సంతోష్ తదితరులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు ఆవుల మల్లికార్జున అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ఎరుకల ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీకి చెందిన పలువురు రైతులు 9.15 ఎకరాల భూములపై ఆధారపడి బతుకుతున్నట్లు తెలిపారు. ఆదివారం రోజు అగ్రవర్ణాలకు చెందిన వారు దౌర్జన్యంగా తమ భూముల్లోకి ఆక్రమించేందుకు ప్రయత్నించారన్నారు. అంతేకాకుండా తమపై దాడికి దిగారని పేర్కొన్నారు. ఈ ఇద్దరు వ్యక్తులు గతంలో తమకు అమ్మి వేసినట్లు చెప్పారు. ఇప్పుడు తమ వర్గానికి చెందిన అన్ని రికార్డులు ఉంటున్నాయని, దౌర్జన్యంగా ఆక్రమించేందుకు ప్రయత్నించడం దారుణం అన్నారు. మదనపల్లి తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి వచ్చారని, పూర్తిస్థాయిలో విచారణ చేసి అర్హులైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. విచారణ పూర్తయ్యేంతవరకు ఆ భూముల్లోకి ఎవరు ప్రవేశించకూడదని తహసీల్దార్ సూచించారు. ఎవరైనా ప్రవేశిస్తే రెవెన్యూ చట్ట ప్రకారం వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిరసన అనంతరం ఎరుకల ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీ నాయకులతో కలిసి ఆవుల మల్లికార్జున సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతి పత్రం అందజేశారు.

సబ్ కలెక్టర్ కు విన్నవిస్తున్న దృశ్యం

దీపావళి బంపర్ ఆఫర్‌ను

సద్వినియోగం చేసుకోండి.

మదనపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త

అంగళ్లు సమీపంలోని, కడప రోడ్డు, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక భాగాన ఉన్న మోళి ఎలైట్స్ డిటిసిపి అప్రూవల్ లేఅవుట్ లో ఫ్లాట్స్ కొన్నవారికి బంపర్ ఆఫర్ కల్పించారు. దీపావళి పండుగ కానుకగా మోళి రియల్ ఎస్టేట్ యజమాని ఎస్ మోహన (స్టోర్ మోహన)ఈ బంపర్ ఆఫర్ వివరాలను తెలియజేశారు. అంగళ్లలో ప్రభుత్వానికి అనుగుణంగా డిటిసిపి అప్రూవల్ లేఅవుట్ అందుబాటులోకి తెచ్చినట్లు యజమాని తెలియజేశారు. ఇక్కడ ప్లాట్స్ ఉన్నవారికి మొదటి బహుమతి టయోటా హైరైడర్ కారు, రెండవ బహుమతిగా ఎన్ఫీల్డ్ బుల్లెట్, మూడవ బహుమతి 18 మందికి గాను 10 గ్రాముల గోల్డ్ కాయిన్స్ గిఫ్ట్ గా ఇవ్వనున్నారు. ఇంకా సేల్స్ ప్రమోటర్స్ కూడా బహుమతులు ఇచ్చే అవకాశం కల్పించారు. ముఖ్యంగా ఈ వెంచర్ లో విశాలంగా 40 అడుగులతో రోడ్లు వేశారు. అంతేకాకుండా 40 అడుగులతో ఫీట్ వైడ్ రోడ్డు సౌకర్యాన్ని కల్పించారు. పికేఎం ఉడ (పలమనేరు, కుప్పం,మదనపల్లి) అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుండి అనుమతి పొందిన తొలి మోళి ఎలైట్స్ ఇదే అన్నారు. మిట్స్ యూనివర్సిటీ అతి సమీపంలో ఉంది. ఈ స్థలంలో ప్లాట్స్ కొన్నవారు పీజీ(హాస్టల్స్ భవనాలు) నిర్మించుకొన్న మంచి బాడుపులు వచ్చే అవకాశం ఉంది. సొంత నివాసాలు నిర్మించుకునే వారు బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, కడప, అనంతపురం, చిత్తూరు, మదనపల్లి ఇలా ముఖ్య పట్టణాలకు హైవే రోడ్డులో సులభంగా జర్నీ చేసే అవకాశం ఉ